
సాక్షి
పల్నాడు
శుక్రవారం । 17 । ఫిబ్రవరి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 2423 క్యూసెక్కులు విడుదల చేశారు. పలు కాలువలకు 1932 క్యూసెక్కులు విడుదల చేశారు.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 43.1097 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 4200 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. దిగువకు 4000 క్యూసెక్కులు వదులుతున్నారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్ : జిల్లా వ్యాప్తంగా గురువారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలు ప్రారంభం



నరసరావుపేట ఈస్ట్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో భాగంగా గురువారం డీఎస్‌ఏ స్టేడియం నిర్వహణలో అండర్–14 బాలబాలికల సైక్లింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి చప్పల్లి కోటేశ్వరరావు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పోటీల పరిశీలకుడు పి.కోటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న తలపాగా ఊరేగింపు



వేటపాలెం: పందిళ్లపల్లిలో చేనేత మగ్గంపై నేసిన శ్రీశైల మల్లన్న తలపాగాకు గురువారం వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు చేసి ప్రత్యేక అలంకరణతో వేడుక జరిపారు. గ్రామ ప్రజలు మల్లన్న తలపాగాకు హారతులిచ్చారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, బండ్ల బాబు, ఏరాసు అరుణ్ బాబు, బుసం శ్రీనివాసరావు, చింతా రాము, ఒలుకుల రామంజనేయులు, కర్ణ పోలయ్య, కోనంకి నాగేశ్వరరావు, ఏరాజు బసవేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఈవోల నియామకం

గుంటూరు ఎడ్యుకేషన్: పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు తాత్కాలిక ప్రాతిపదికన ఎంఈవోలను నియమిస్తూ పాఠశాల విద్య ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఐదు మండలాలకు ఎంఈవోలను ఎఫ్ఏసీలుగా బాధ్యతలు అప్పగించారు. రెంటచింతల ఎంఈవోగా గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్వీఆర్ ప్రసాద్, యడ్లపాడు ఎంఈవోగా చిలకలూరిపేట ఎంఈవో కె.లక్ష్మి, అమరావతి ఎంఈవోగా పెదకూరపాడు ఎంఈవో వై.ప్రసాదరావు, పిడుగురాళ్ల ఎంఈవోగా రాజుపాలెం ఎంఈవో బి.మల్లికార్జునశర్మ, నూజెండ్ల ఎంఈవోగా వినుకొండ ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లాను నియమించారు. పరిపాలన సౌలభ్యం కోసం ఆయా మండలాలకు 25 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న హెచ్‌ఎం, ఎంఈవోలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3200, గరిష్ట ధర రూ.5000, మోడల్ ధర రూ.4000 వరకు పలికింది.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 556.60 అడుగుల వద్ద ఉంది. ఇది 224.5548 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 10,040, ఎడమకాలువకు 8,541, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 8,512, ఎస్‌ఎల్‌బీసీకి 2,200, వరదకాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 29,613 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 29,613 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 831.80 అడుగుల వద్ద ఉంది. ఇది 51.3480 టీఎంసీలకు సమానం.

యార్డులో 1,36,092 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 1,32,084 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,36,092 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.22,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,000 నుంచి రూ.25,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.4,200 నుంచి రూ.12,000 వరకు ధర దక్కింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 82,327 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

కొండపై ఏకాదశి సందడి



ప్రత్యేక అలంకరణలో త్రికోటేశ్వర స్వామి



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



బాలప్రభలతో కొండకు వస్తున్న భక్తులు

త్రికోటేశ్వరుడిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

- కొండపై భక్తుల రద్దీ
- రుద్రహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి దంపతులు
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల సందడి నెలకుంది. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున స్వామి వారికి బిందె తీర్థంతో అభిషేకాలు నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకుంది. ఉచిత దర్శనంతో పాటు శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శన సదుపాయాలను భక్తులకు కల్పించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో మూలవిరాట్ అభిషేకాలు నిలిపివేశారు. అభిషేక మండపంలో ప్రత్యేక అభిషేకాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొన్నారు. సోపాన మార్గంలో భక్తులు పెద్ద ఎత్తున మెట్లపూజ చేసుకుంటూ కొండపైకి చేరుకున్నారు. ఆలయం వెనుక ఉన్న రావి చెట్టు వద్ద మహిళలు పూజలు చేశారు. ధ్యానశివుడు, నాగేంద్రుడి పుట్ట వద్ద భక్తుల రద్దీ కనిపించింది. నరసరావుపేట, చిలకలూరిపేటల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను కొండపైకి నడిపింది. ఘాట్ రోడ్డులోని ప్రకృతి పర్యావరణ కేంద్రం, కొండ దిగువున ఉన్న జలవిహార్ వద్ద యాత్రికులు ఆహ్లాదంగా గడిపారు. రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి, ఎస్‌ఐలు బాలనాగిరెడ్డి, హజరత్తయ్య బందోబస్తును పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశాయి.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు..

కొండపైన ఆలయం ప్రాంగణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. చిలకలూరిపేటకు చెందిన భక్తులు తేళ్ల శ్రీధర్, తేళ్ల సుధీర్ సహకారంతో రూ.1.6 కోట్లతో నిర్మించిన అన్నదాన మండపం, రూ.40 లక్షలతో ప్రధాన ఆలయం చుట్టూ నిర్మించిన రేకుల షెడ్డు, రూ.47 లక్షలతో నిర్మించిన డార్మెంటరీ, రూ.70 లక్షలతో చేపట్టిన వసతి గృహం ఆధునికీకరణ పనులకు ప్రారంభోత్సవం నిర్వహించారు. కొండ దిగువున జలవిహార్ వద్ద రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్ సహకారంతో నిర్మించిన లక్ష్మీవిజయం కళావేదికను ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయంలోని యాగశాలలో నిర్వహించిన రుద్రహోమం, మేధా దక్షిణామూర్తి హోమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ సుస్మితారెడ్డి, కంజుల రామకోటిరెడ్డి దంపతులు, తహసీల్దార్ రమణానాయక్ దంపతులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

25 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

తిరునాళ్లకు 25 లక్షలు నుంచి 30 లక్షల వరకు భక్తులు కోటప్పకొండకు వస్తారని అంచనా వేస్తున్నాం. యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. రోడ్ల విస్తరణతో పాటు పలు రహదారులకు మరమ్మతులు పూర్తిచేయడం జరిగింది. గతంలో జరిగిన చిన్నచిన్న లోపాలను అధికమించి తిరునాళ్లను విజయవంతం చేస్తాం.

– లోతేటి శివశంకర్, జిల్లా కలెక్టర్

తిరునాళ్ల ఏర్పాట్లు పూర్తి

తిరునాళ్లకు తరలివచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించి రోడ్ల విస్తరణ చేపట్టి పనులు పూర్తిచేయడం జరిగింది. తాగునీరు, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేశాం.

– డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్యే

కొండకు తరలిన భారీ ప్రభలు

నరసరావుపేట రూరల్: కోటయ్య సన్నిధిలో కొలువుదీరేందుకు మండలంలోని కాకాని, గురవాయపాలెం గ్రామాల నుంచి వైఎస్సార్ సీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు భారీ విద్యుత్ ప్రభలు గురువారం కోటప్పకొండకు బయలుదేరాయి. కాకాని గ్రామం నుంచి పద్నాలుగేళ్లుగా కోటప్పకొండకు ప్రభను తరలిస్తున్నారు. 90 అడుగుల భారీ విద్యుత్ ప్రభను బుధవారం రథంపై నిలబెట్టారు. గురువారం మధ్యాహ్నం ప్రభను కొండకు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభ ట్రాక్టర్‌ను నడిపారు. గ్రామస్తులు ఉత్సాహంగా ప్రభను తరలించే కార్యక్రమంలో పాల్గొన్నారు. చేదుకో కోటయ్య చేదుకో అంటూ శివనామస్మరణ చేస్తూ ప్రభను ముందుకు కదిలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంచేటి వీరనారాయణ, మాజీ ఎంపీపీ తన్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ అడపా ప్రసాద్ పాల్గొన్నారు. గురవాయపాలెం నుంచి విద్యుత్ ప్రభ మధ్యాహ్నం 3 గంటల నుంచి కోటప్పకొండకు బయలుదేరింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం ప్రభను కొండకు తరలించారు. ప్రభ ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నడిపారు.



గురవాయపాలెం ప్రభ ట్రాక్టర్‌ను నడపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

‘విద్య’లో విప్లవాత్మక సంస్కరణలు

- గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి
- జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- రూ.21.12 కోట్లతో నిర్మించిన బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల సముదాయం ప్రారంభం



గురుకులం భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి, కలెక్టర్ శివశంకర్

సత్తెనపల్లి: నిరక్షరాస్యత అభివృద్ధి నిరోధకమని, విద్యాభివృద్ధికి పేదరికం అడ్డుకాకూడదనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో రూ.21.12 కోట్లతో నిర్మించిన బీఆర్ అంబేడ్కర్ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నూతన భవన సముదాయాన్ని గురువారం ఆయన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, కలెక్టర్ లోతేటి శివశంకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆ మేరకు గురుకుల పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. చదువు పేదలకు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద, నాడు– నేడు, విదేశీ విద్య వంటి అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలు ప్రవేశపెట్టి అధిక నిధులు విద్యారంగానికి వెచ్చిస్తున్నారన్నారు. గురుకుల పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ శివశంకర్‌కు సూచించామని చెప్పారు.

గురుకులాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని స్పష్టం చేశారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా తరగతి గదుల భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా..

కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. కొద్ది రోజుల్లో అచ్చంపేటలో ఉన్న బాలుర వసతిగృహాన్ని నూతన భవనంలోకి తరలిస్తామని చెప్పారు. రామకృష్ణాపురం బాలికల గురుకుల పాఠశాలలో నీటి కాలుష్యం వల్లే బాలికలు అస్వస్థతకు గురయ్యారని, మంత్రి అంబటి రాంబాబు చొరవతో సకాలంలో చికిత్స అందించి ప్రాణనష్టం జరగకుండా చూశామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని 1,740 పాఠశాలలను ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులతో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పరిశీలించేందుకు విధివిధానాలు రూపొందించామని వివరించారు. విదేశీ విద్యా పథకం ద్వారా 17 మంది విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు ఎంపికయ్యారని, వారి కోసం ప్రభుత్వం నుంచి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మంత్రులు, కలెక్టర్, ఉన్నతాధికారులు భవనాలను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయకర్త సి.శాంతివిశాల, సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్‌ఎన్ రాజకుమారి మాట్లాడారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ యలవర్తి పాటి జైబూన్‌బీ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, పార్టీ సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, రాజుపాలెం మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఓ.జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా పటిష్ట చర్యలు

- ఆర్టీసీ బస్సులకు సైతం ఈ ఏడాది వన్‌వేలను ప్రవేశపెట్టాం
- 2,500 మంది సిబ్బందితో తిరునాళ్ల విధులు
- మహిళా పోలీసుల ద్వారా ప్రజలకు ట్రాఫిక్ రూట్లపై అవగాహన
- ప్రొటోకాల్ దర్శనాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు
- మీడియా సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

సాక్షి, నరసరావుపేట: శివరాత్రి రోజు కోటప్పకొండ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయాలకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. త్రికోటేశ్వరస్వామి ఉత్సవాల నేపథ్యంలో పోలీస్‌శాఖ తరఫున చేసిన ఏర్పాట్లపై గురువారం ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది కొత్తగా రోడ్లను ఏర్పాటు చేసి వన్‌వేలను ప్రవేశపెట్టామన్నారు. దీంతో చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ ఏడాది కోటప్పకొండ పార్కింగ్ యాప్‌ను రూపొందించామని, దీన్ని భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. రూట్లు, పార్కింగ్, యాప్ తదితర సమాచారాన్ని మహిళా పోలీసుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది కొత్తగా ప్రొటోకాల్ దర్శనానికి ప్రత్యేక లైన్‌ను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 2,500 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారని తెలిపారు. సెల్‌ఫోన్ నెటవర్క్ సమస్యలు రానున్న నేపథ్యంలో ఆయా కంపెనీల నుంచి తాత్కాలికంగా కొన్ని టవర్లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలు సేవించడం నిషిద్ధమన్నారు, రాజకీయ, వర్గాల సంబంధిత సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనుమతి లేదన్నారు. కాలినడక భక్తులకు ఘాట్‌రోడ్డుపై అనుమతి లేదని, కేవలం మెట్ల మార్గంలోనే వెళ్లాలని సూచించారు. ఫిట్‌నెస్ ఉన్న వాహనాలనే కొండపైకి అనుమతిస్తున్నామన్నారు. ఎక్కడైనా వాహనాలు నిలిచిపోతే క్రేన్లతో పక్కకు తప్పించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీలు బిందుమాధవ్, రామచంద్రరాజు, డీఎస్పీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరునాళ్లలో విధులు నిర్వహించనున్న పోలీస్ సిబ్బంది

- ఏఎస్పీలు : ముగ్గురు
- డీఎస్పీలు : 20 మంది
- సీఐలు : 50 మంది
- ఎస్‌ఐలు : 150 మంది
- ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు : 500 మంది
- పోలీస్ కానిస్టేబుళ్లు : 800 మంది
- మహిళా కానిస్టేబుళ్లు : 90 మంది
- హోంగార్డులు : 650 మంది
- ఏఎస్‌ఎస్, ఇతర సిబ్బంది : 230 మంది

గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు వెస్ట్: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్లు ఉగాది నాటికి వీలైనన్ని పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు వారాల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి చేయాల్సిన పనులను పకడ్బందీగా రూపొందించుకుని అమలు చేయాలన్నారు. పూర్తయిన ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు, నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సూచనలు పరిగణనలోకి తీసుకుని వీలైనంత వరకు వారిని ప్రోత్సహించాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాలు, పట్టణాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు పూర్తిగా నింపుకుని ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చే విధంగా చూడాలన్నారు.

ఫిష్ ఆంధ్రాను ప్రోత్సహించండి..

కలెక్టర్ మాట్లాడుతూ ఫిష్ ఆంధ్రాకు సంబంధించి ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు. బహుళ ప్రయోజనాలు కలిగే ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రోత్సహించాలన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో లబ్ధిదారులకు కావాల్సిన స్థలాలు ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు సహకరించాలని చెప్పారు. వ్యాపారం ఎక్కడ బాగుంటుందో చూసి వారికి అక్కడ ఏర్పాటు చేస్తే మంచిదని చెప్పారు. ఈ క్రమంలో లబ్ధిదారుల సూచనలు, సలహాలు కూడా స్వీకరించాలన్నారు. అక్షయ పాత్ర అందిస్తున్న మధ్యాహ్న భోజనం కొంత మంది విద్యార్థులు తినడంలేదని వస్తున్న విషయాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరిశీలించాలన్నారు. క్వాలిటీ ఫుడ్ అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. వివిధ సబ్జెక్ట్స్ బోధించే టీచర్స్ ఇంకా విధుల్లో చేరకపోతే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఉద్యోగులు ముఖఆధారిత హాజరు తప్పక పాటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి, జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు, డీఈఓ శైలజ, హౌసింగ్ పీడీ సాయినాథ్‌కుమార్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

మల్లేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- పెండ్లి కుమారుడిగా మల్లేశ్వరస్వామి
- ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు
- శివాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ఉపకమిషనర్ ఈమని చంద్రశేఖరరెడ్డి





పెండ్లి కుమారుడు, పెండ్లికుమార్తెగా భ్రమరాంబ, మల్లేశ్వరస్వామి



శివాలయంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

పెదకాకాని: భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో (పెదకాకాని శివాలయం)లో గురువారం మహాశివరాత్రి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మల్లేశ్వరస్వామిని పెండ్లి కుమారుడిగా భ్రమరాంబ అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించారు. మాఘ బహుళ ఏకాదశి మూలానక్షత్రం రోజున భ్రమరాంబాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఆలయంలో తెల్లవారుజామున 5 గంటలకే సుప్రభాత సేవ, పంచహారతులతో పూజా కార్యక్రమాల క్రతువు ప్రారంభమైంది. 8.30 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం 4.30 గటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, దీక్షాధారణ, త్రిశూలపూజ, అంకురారోహణ, వాస్తుపూజ, శైవాగ్ని ప్రతిష్టాపన జరిపారు. రాత్రి 10:30 గంటలకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టడంతో తొలి రోజు పూజా కార్యక్రమాలు ముగిశాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం 5:30 గంటలకు కోటు యలమందారెడ్డి బృందం భజన కాలక్షేపం, 6:30 గంటలకు పెదకాకాని జితదాస్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8:30 గంటల నుంచి శ్రీకృష్ణరాయభారం నాటకంలో పడకసీను, గయోపాఖ్యానం నాటకం నుంచి వార్‌సీను, సీతాకల్యాణం నాటకం సీన్లు ప్రేక్షకులను అలరించాయి. శుక్రవారం భ్రమరాంబ అమ్మవారిని వనదుర్గాదేవిగా అలంకరించడం జరుగుతుందని, ప్రత్యేక స్టేజిపై రామలింగ ప్రతిష్ట ఉంటుందని ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

పెదకాకాని శివాలయంలో మహాశివరాత్రి కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆలయంలో ఏర్పాట్లను దేవదాయశాఖ ఉప కమిషనర్ ఈమని చంద్రశేఖరరెడ్డి పరిశీలించారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఉచిత అన్నప్రసాదాన్ని ప్రారంభించారు.

చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన పెంచండి

జిల్లా వ్యవసాయ అధికారి మురళి



శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళి

వినుకొండ(నూజెండ్ల): చిరుధాన్యాల సాగు, ఉత్పత్తిని పెంచేలా రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని ఐనవోలులో చిరుధాన్యాల సాగుపై గురువారం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినట్లు వివరించారు. జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి ముతక ధాన్యాలతో పాటు కొర్ర, రాగి, ఒరిగలు, అండుకొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు సాగును రెట్టింపు చేసి తక్కువ వ్యయంతో రైతులకు ఎక్కువ ఆదాయం దక్కేలా సిబ్బంది కృషి చేయాలని కోరారు. కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లా శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ డీడీఏ ఎం.శివకుమారి, చిరుధాన్యాల శాస్త్రవేత్త వై.పుష్పరేఖ మాట్లాడుతూ పంటల సరళిలో చిరుధాన్యాల వల్ల కలిగే ఉపయోగాలు, వాడాల్సిన ఎరువులు, పురుగుమందులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో సిబ్బంది, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డీపీఎం కె.అమలకుమారి, ఏడీఏలు బి. రవిబాబు, బి.వి.శివకుమారి, ఏవోలు ఎ.అంకారావు, అంజిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కె.రామారావు, పారా వెంకటేశ్వర్లు, కాసుల చిన్నలక్ష్మయ్య, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ నరసరావుపేట బ్రాంచ్ (8696) ఫోన్: 08647-220775, 8331015758

సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం

వాహన వివరములు	రిజర్వు ధర
FORD FIGO ASPIRE 1.5 TDCI TITANIUM MODEL: 2015, REG. NO: AP07CW 3335, ENGINE NO: GB41061, CHASIS NO: MAJZXXMTKZGB41061,	రూ. 2,52,000/-
	ధరావత్తు రూ. 25,200/-

ఋణగ్రహీత: విస్సాబత్తుల వెంకట వీరాంజనేయులు, తండ్రి: లక్ష్మణరావు (8696603000024)

● వాహనము పరిశీలనకు తేది 03.03.2023 నుండి తేది 04.03.2023 వరకు బ్యాంక్ పనిదినములలో అనుమతించబడును. ● వేలము తేదీ, సమయము: 07.03.2023 ఉ॥ 11.30 గం॥లకు (టెండర్లు తేది 06.03.2023, సా॥ 4:00 గం॥ల వరకు స్వీకరించబడును). ● వేలం వేయు ప్రదేశము: కెనరా బ్యాంక్, నరసరావుపేట-1 బ్రాంచ్, పల్నాడు జిల్లా ● ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, నరసరావుపేట-1 బ్రాంచ్" పేరున తీయవలెను. లేదా "కెనరా బ్యాంక్, నరసరావుపేట-1 బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0008696" ద్వారా జమచేయవచ్చును. ● "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" పద్ధతిలో విక్రయించబడును. ● [illegible] ● వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు.

తేది: 13-02-2023 సం/- అధీకృత అధికారి

19న ప్రీ-టెక్నికల్ పరీక్షలు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు సెంటర్ ఫర్ టైప్, షార్ట్‌హ్యాండ్-కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న ప్రీ-టెక్నికల్ పరీక్ష నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు టీవీఎస్ ప్రకాష్ బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్రాడీపేట 3/9లోని మాస్టర్‌మైండ్స్ సత్యభవన్ క్యాంపస్‌లో ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9394111606, 9346224443లో సంప్రదించాలని సూచించారు.

వెల్లివిరిసిన భక్తిప్రభత్తులు

- పురుషోత్తమపట్నంలో భారీ విద్యుత్ ప్రభల నిర్మాణం
- ఒకే గ్రామం నుంచి తొమ్మిది ప్రభలు
- గత 133 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ
- కోటప్పకొండ తిరునాళ్లకు సిద్ధమవుతున్న ప్రభలు



ప్రభ రథం వద్ద పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని(ఫైల్)



సిద్ధమవుతున్న విద్యుత్ ప్రభ

చిలకలూరిపేట: భక్తిశ్రద్ధలతో ప్రభలు కట్టి దక్షిణామూర్తిని దర్శిస్తే పుణ్యం దక్కుతుందని ప్రతీతి. తిరునాళ్లకు ప్రభలను నిర్మించటం మనదైన, అరుదైన సంప్రదాయం. ఎన్నో ఏళ్లుగా అది కొనసాగుతూ వస్తోంది. భారీ ప్రభలకు కోటప్పకొండ తిరునాళ్ల పెట్టింది పేరు. మహాశివరాత్రికి లక్షలు వెచ్చించి ప్రభలు కట్టి చేదుకో...కోటయ్యా...మమ్మాదుకో కోటయ్యా అంటూ దైవనామస్మరణ చేస్తూ కొండకు వెళ్లటం ఆనవాయితీగా వస్తోంది. సాధారణంగా ఒక గ్రామం నుంచి ఒకటి లేదా రెండు ప్రభలు నిర్మించటం పరిపాటి. అయితే గుంటూరు జిల్లా చిలకలూరిపేట పట్టణ పరిధిలోని పురుషోత్తమపట్నం ప్రభల నిర్మాణానికి పెట్టింది పేరు. ఈ ఒక్కచోటు నుంచే తొమ్మిది ప్రభలు కోటప్పకొండకు తరలివెళ్లడం విశేషం. ఇన్ని ప్రత్యేకతలు సొంతం చేసుకున్న పురుషోత్తమపట్నం గ్రామం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని స్వగ్రామం కావటం విశేషం.

రూ.లక్షలు వెచ్చించి నిర్మాణాలు..

ఇక్కడ ఒకదానికి మించి మరో ప్రభను లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యుత్ దీపాలు అలంకరించి అందంగా తీర్చిదిద్దుతారు. ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ ప్రభల నిర్మాణంలో పురుషోత్తమపట్నంవాసులు పూర్తిగా తలమునకలయ్యారు. సుమారు 133 ఏళ్ల కిందట గ్రామం నుంచి ఒకే ఒక్క ప్రభను నిర్మించి తిరునాళ్లకు తీసుకువెళ్లేవారని పెద్దలు చెబుతారు. తరువాతి కాలంలో క్రమేణ ఇళ్ల పేర్లతో ప్రభలు నిర్మించి తిరునాళ్లకు వెళ్లటం ఆనవాయితీగా మారింది. ఇక్కడ గ్రామప్రభతో పాటు విడదల వారి ప్రభ, తోటపుల్లప్పగారి ప్రభ, బైరా వారి ప్రభ, యాదవరాజుల ప్రభ, చిన్నతోటవారి ప్రభ భారీ విద్యుత్ ప్రభలు. తోట కష్టమ్మగారి ప్రభ, మండలనేనివారి ప్రభ, బ్రహ్మంగారిగుడి వీధి ప్రభ మధ్యస్థమైనవి. ఇందులో ఆరు భారీ విద్యుత్ ప్రభలు ఒక్కొక్కటి రూ. 20లక్షలు పైబడి వెచ్చించి తీర్చిదిద్దుతున్నారు. లైటింగ్ ఏర్పాటుకే ఒక్కో ప్రభకు రూ. 15 లక్షల వరకు ఖర్చు పెడుతున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. తిరునాళ్లకు ముందురోజు ప్రభలను రాతి చక్రాల బండ్లపై క్రేన్ల సహాయంతో యువకులు మొకులు చేతబట్టి భక్తిశ్రద్ధలతో నిలబెట్టి కార్యక్రమం చేపడతారు. ఇక్కడ ప్రభలను నిర్మించడం, వాటిని కోటప్పకొండకు తరలించటం ఒక యజ్ఞంలా కొనసాగిస్తారు. ఆర్థిక పరిస్థితులు సహకరించినా, సహకరించకున్నా ఏటా క్రమం తప్పకుండా తమ సంప్రదాయ ప్రభల నిర్మాణానికి ఎలాంటి లోటు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారు. ముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తిరునాళ్ల నాటికి కొండవద్దకు చేరుకోవటానికి సిద్ధం అవుతున్నారు.




పురుషోత్తమపట్నం గ్రామ ప్రభ

'ప్రభ'వించిన వైభవం..

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు): ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామ ప్రజలు తయారుచేసిన భారీ విద్యుత్ ప్రభ నేడు కోటప్పకొండ తిరునాళ్లకు తరలివెళ్లనుంది. పూర్వం సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం నుంచి ఆ గ్రామ పూర్వీకులు శివరాత్రికి భారీ ప్రభను కట్టుకుని ఎడ్ల జతలతో గ్రామం నుంచి భారీ ప్రదర్శనగా కోటప్పకొండకు తరలివెళ్లి, అక్కడ మొక్కులు తీర్చుకోవడం, ముడుపులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాదీ అదే పద్ధతిని కొనసాగిస్తూ గ్రామస్తులు ప్రభను కొండకు తరలించనున్నారు. లక్షల రూపాయల వ్యయంతో పడమర (బజారు) వీధి వారు ఈ ఏడాది భారీ విద్యుత్ ప్రభను నిర్మించారు. తొలి రోజు గురువారం రాత్రి గ్రామంలోని పురవీధుల్లో వైభవోపేతంగా మేళతాళాల మధ్య ఊరేగింపును నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం పూర్వపు పద్ధతిలోనే ఎడ్ల బండిపై ప్రభ తిరునాళ్లకు తరలించనున్నారు.

ఎడ్లబండిపై కోటప్పకొండకు..

అసలు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యమే లేని నాటి రోజుల్లో ఆ గ్రామ పూర్వీకులు రెండు మండపాలతో సుమారు ఎనభై అడుగుల భారీ ప్రభను నిర్మించేవారు. అట్టహాసంగా మేళతాళాలు, పూజల నడుమ ఎడ్ల బండ్ల ప్రదర్శనతో నాడు వైభవోపేతంగా ప్రభను తిరునాళ్లకు తరలించేవారు. అయితే మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ తీగలు, సైడు కాల్వల వంటి పలు అవరోధాలతో ప్రభ ఎత్తును సగానికి తగ్గించారు. ప్రస్తుతం పాతిక నుంచి యాభై అడుగుల లోపు ఎత్తులో ప్రభను నిర్మించారు. కోటప్పకొండ తిరునాళ్లకు ఎక్కువ దూరం నుంచి వచ్చే ప్రభ బహుశా జిల్లాలో ఇదేనని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం నలభై కిలోమీటర్ల (రాను పోను సుమారు ఎనభై కిలోమీటర్లు) ఎడ్ల బండిపై కొండకు వెళ్లే ప్రభ దాదాపుగా గొట్టిపాడుదే కావచ్చు.



గొట్టిపాడు వాసులు తయారు చేసిన విద్యుత్ ప్రభ

విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

డీఈవో వెంకటప్పయ్య



పరీక్ష ఫలితాలపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

రెంటచింతల: మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా ప్రమాణాల్ని పెంచేందుకు క్షేత్రస్థాయిలోనే ఉపాధ్యాయులు కృషి చేయాలని పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి మేకతోటి వెంకటప్పయ్య చెప్పారు. స్థానిక సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో గురువారం మాచర్ల, గురజాల నియోజకవర్గాల పరిధిలో గల తొమ్మిది మండలాల్లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమయపాలన, టీచింగ్ నోట్స్, ఇయర్ ప్లాన్స్, లెసన్స్, మధ్యాహ్నం భోజనం మెనూ అమలు, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయడం తదితర 40 పాయింట్లను చర్చించారు. వాటిని పాఠశాలలలో అమలు చేయడానికి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. స్కూల్ విజిట్ రిపోర్టుపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. సమావేశంలో డెప్యూటీ డీఈఓ సత్తెనపల్లి వి.వెంకటేశ్వరరావు, ఎంఈవోలు ఐ.వెంకటేశ్వరరావు, వేముల నాగయ్య, అల్లి సురేష్, ఎస్.వి.ఎస్ ప్రసాద్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఎనిమిది మంది అరెస్టు

నరసరావుపేట టౌన్: అక్రమంగా గంజాయి కలిగి ఉన్న కేసులో ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుంచి మూడు కేజీల్ని స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ వీరేంద్రబాబు గురువారం తెలిపారు. అందిన సమాచారం మేరకు మార్కెట్ యార్డు సమీపంలో ఎస్ఐ షేక్ రహంతుల్లా సిబ్బందితో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా గంజాయి రవాణ చేస్తున్న నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన పానుగుపాటి తారక రామారావు, మాదగిరి ఫణిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని విచారించగా నరసరావుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో గంజాయి అలవాటు ఉన్న యువతకు విక్రయిస్తున్నట్లు నేరాన్ని అంగీకరించారన్నారు. వీరిద్దరి దగ్గర గంజాయి కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న మరో ఆరుగురు యువకుల్ని గుర్తించి వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుల వద్ద మూడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



దాతలకు అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న చైర్మన్ కర్నాటి రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి గురువారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. విజయవాడ గుణదలకు చెందిన జి.ఎస్.చక్రవర్తి కుటుంబం గరిమెల్ల సుభాష్ చౌదరి, నిషిత పేరిట రూ.1,00,116 అందజేసింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన జె.చంద్రమౌళి కుటుంబం రూ.1,00,116 చొప్పున విరాళం అందజేసింది. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

20న క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్స్ హబ్ ప్రారంభం

క్రోసూరు: స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో పెదకూరపాడు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్స్ హబ్‌ను ఈ నెల 20న ప్రారంభిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ బాజీబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ నిమిత్తం శుక్రవారం అభ్యర్థుల్ని ఎంపిక చేస్తామని, నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. మూడు నెలల అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు 10వ తరగతి ఆ పైన పురుషులు అర్హులని తెలిపారు. వయస్సు 18-35 మధ్య ఉండాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కోర్సుకు 10వ తరగతి ఆ పైన, స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. వయస్సు 18-35 మధ్య ఉండాలన్నారు. వివరాలకు ఈ.రామకృష్ణారెడ్డి (8074393466), బంకా మహీధర్ (9966985773)ను సంప్రదించాలని సూచించారు. rhort ur .at/iqDV2 లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

పిడుగురాళ్ల: శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అన్నారు. పట్టణంలోని భారత వనిత వార పత్రిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కార్క్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారానికి ఐదో రోజుకు చేరింది. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, పల్నాడు జిల్లా పరిశ్రమల అధికారి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. హెనీ క్రిస్టినా మాట్లాడుతూ యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పరిశ్రమల అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ఇలాంటి టోర్నమెంట్లు ఆడటం వల్ల గుర్తింపు వస్తుందని తెలిపారు.

WANTED

WANTED TO WORK IN A LEADING SPINNING INDUSTY, NEAR GUNTUR.

1. MARKETING MANAGER : 5-10 years experience in yarn marketting.

2. Sr.ACCOUNTANT: 5-10 years experience in accounts, should know Tally ERP, TDS, GST.

Contact No. 8885018107

spinningindus@gmail.com

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్.కె.ఆర్.ఎమ్. జూనియర్ కాలేజ బ్రాంచ్, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఫోన్ : 88859 70779. ఇ-మెయిల్ : ubin0811823@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

వీరి నుండి తేది. 04. 02. 2023

శ్రీ ఆర్. హితేంద్ర, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, ఎస్.కె.ఆర్.ఎమ్. జూనియర్ కాలేజ్ బ్రాంచ్ తరఫున SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

దిగువ వారికి

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద దిగువ తెలుపబడిన తేదీన డిమాండ్ నోటీసును పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.

పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ క్రింది ఆస్తిని దిగువ తెలుపబడిన తేదీన లాంఛనార్యకంగా స్వాధీన పరచుకోవడమైనది.

ఆస్తులను స్వాధీనం చేసుకొన్నప్పటికీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి మీరు బకాయి పడిన మొత్తం బకాయి సొమ్ము చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 దినముల తర్వాత ఈ క్రింది ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ క్రింది తెలిపిన రిజర్వు ధరకు విక్రయించుటకు ఆవశ్యకమైనది.

వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును. మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం ద్వారా లేదా బ్యాంకుకు అంగీకారమైన నియమ & నిబంధనల ప్రకారం, ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులు అమ్మబడును.

ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను.

మీరు అట్లు తెలియపరచనిచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులు విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును.

ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు దిగువ తెలుపబడిన తేదీన డిమాండ్ నోటీసులో సూచించబడిన బకాయి మొత్తం అమ్మకం కొరకు కొటేషన్లు లేదా టెండర్లు ఆహ్వానిస్తూ / బహిరంగ వేలం కొరకు ప్రకటన ప్రచురించిన తేదీన లేదా ఆలోగా పూర్తిగా చెల్లించినచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్తులపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది.

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) మెస్సర్స్ మున్నా ఆటోమోటివ్స్, ప్రొప్రయిటర్ : షేక్ ముస్సీరున్నీసా, జయలక్ష్మి మోటార్స్ (మారుతీ) ఎదురుగా, డి.నెం.9-99, 9-100(ఎ), ఎన్.హెచ్-5, త్రోవగుంట (గ్రా), ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. 2) శ్రీమతి షేక్ ముస్సీరున్నీసా, భర్త. షేక్ మస్తాన్, ఇ.నెం.6-377 (3/ఎ), శ్రీరామ్ కాలనీ, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 3) శ్రీ షేక్ మీరా సాహెబ్, తండ్రి. మౌలాలి, డి.నెం.5-988, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

రిజర్వు ధర : రూ.17,60,000/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)

డిమాండు నోటీసు తేది : 24.12.2021 స్వాధీనత నోటీసు తేది : 14.10.2022

స్థిరాస్తి వివరములు : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు ఎస్.ఆర్.ఓ, అమరావతి రోడ్డు దగ్గర, గోరంట్ల గ్రామం, డి.నెం.298/3, ప్లాటు నెం.75(పి) వద్ద 293.33 చ॥గ॥లు లేదా 245.22 చ॥మీ॥లు విస్తీర్ణం శ్రీ షేక్ మీరా సాహెబ్ గారికి చెందిన ఖాళీ స్థలం యావదాస్తి హద్దులు : ఉత్తరం : షేక్ ఇమాంబి గారి ప్లాటు నెం.75 లోని మిగిలిన స్థలము, తూర్పు : ఖాళీ స్థలము, దక్షిణం : ప్లాట్ నెం.74, పడమర : 40 అ॥ల రోడ్డు.

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.17,60,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) M/s Munna Xenexry ప్రొప్రయిటర్ : షేక్ మస్తాన్, జయలక్ష్మి మోటార్స్ మారుతీ వర్క్‌షాప్ ఎదురుగా, డి.నెం.9-99, 9-100(ఎ), ఎన్.హెచ్-5, త్రోవగుంట (గ్రా), ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. 2) శ్రీ షేక్ మస్తాన్, తండ్రి సైదులు, ఇ.నెం.6-377 (3/ఎ), శ్రీరామ్ కాలనీ, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. 3) శ్రీ షేక్ చిన మస్తాన్, తండ్రి. షేక్ సైదులు, డి.నెం. 76-8-18/1ఎ, భవానిపురం, విజయవాడ, కృష్ణా జిల్లా.

రిజర్వు ధర : ఆస్తి-1 : రూ.20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)

ఆస్తి-2 : రూ.9,68,000/- (అక్షరాల తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)

డిమాండు నోటీసు తేది : 16.04.2022 స్వాధీనత నోటీసు తేది : 14.10.2022

స్థిరాస్తి వివరములు : ఆస్తి-1 : గుంటూరు జిల్లా, ఎడ్లపాడు మండలం, ఉన్నవ గ్రామ పంచాయితీ, ముప్పాళ్ళెం గ్రామం, దివ్య ఎస్టేట్ లే-అవుట్, బృందావన్ కాలనీ, ప్లాట్ నెం.5(పి), డి.నెం.3/5 వద్ద గల 500 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ షేక్ చిన మస్తాన్ గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : 33' అ॥ల రోడ్డు, తూర్పు : 33' అ॥ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.5ఎ, పడమర : 33' అ॥ల రోడ్డు.

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.20,00,000/-

ఆస్తి-2 : గుంటూరు జిల్లా, రెంటచింతల గ్రామ పంచాయితీ & మండలం, మిట్టగుడిపాడు రోడ్డు, డోర్ నెం.1-265 దగ్గర, డి.నెం.366/2బి వద్ద గల 193.60 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ షేక్ మస్తాన్ గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : సరికొలిమి వెంకటాచారి ఏసి షీట్ రూఫ్ షెడ్, తూర్పు : బజారు, దక్షిణం : షేక్ నాగూల్ మీర ఇల్లు, పడమర : మిట్టగుడిపాడు ఆర్ & బి రోడ్డు.

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.9,68,000/-

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్‌కెఆర్ఎమ్ జూనియర్ కాలేజ్ బ్రాంచ్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ గుంటూరు ఫిజియోథెరపి కాలేజ్ నందు ఇంటర్, Bi.PC పాసైన వారికి బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపి (BPT) మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపి (MPT) సీట్లు కలవు. 6300004967, 8712100333

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

REAL ESTATE

■ గుంటూరు గోరంట్ల రవితేజ వెంచర్ లో ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌కు కొనబడును. క్లియర్ టైటిల్ ప్లాట్స్ మాత్రమే. సంప్ర॥ 9502168948

FLAT FOR SALE

■ గుంటూరు నల్లపాడు అంబేద్కర్‌పాలెంరోడ్‌లో న్యూ కన్‌స్ట్రక్షన్, 2BHK, లగ్జరీ అపార్ట్‌మెంట్స్ 1230 Sft, ఈస్ట్‌ఫేస్, కార్‌పార్కింగ్, లిఫ్ట్, ఫుల్‌ఫినిష్డ్, రెడీ to ఆక్యుపై, లోన్ కలదు 8688538124, 6200614497

PLOT FOR SALE

■ గుంటూరు A.T.అగ్రహారం 14వలైనులో 375 చ॥గజల స్థలం కొలతలు(26 x130) గల ప్లాట్ అన్ని సౌకర్యములతో అమ్మబడును. సంప్ర॥ 9848478154

■ అమరావతిరోడ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర ఇప్పుడు గజం 15 వేలు, 100 విల్లాస్ నిర్మాణముల ప్రక్కన, CRDA అప్రూవల్‌తో, 14 ఎకరములలో ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సం॥ 6304482355

■ గుంటూరు కార్పొరేషన్‌లోని గోరంట్ల నందు బోడ్డురాయి సెంటర్ దగ్గర ఇళ్ళ మధ్యలో 590చ॥గ॥ స్థలం మొత్తంగాగాని/ విడివిడిగా గానిఅమ్మబడును 9701958585

■ గుంటూరు కార్పొరేషన్‌పరిధిలోని గోరంట్ల నందు అమరావతి రోడ్డు దగ్గర ఉడా అప్రూవల్ 200 చగ॥, 400చగ॥ స్థలాలు లోను సౌకర్యంతో అమ్మబడును. నోబ్రోకర్స్ 9515714607

■ 114గజాల ప్లాట్ కేవలం రూ.5,13,000/-లకే గుంటూరు కాటూరి మెడికల్ కాలేజీ దాటిన తరువాత నడింపాలెం చినకొండ్రుపాడు దగ్గరలో సులభ వాయిదా పద్ధతి కలవు. 9182427784

TOLET

■ గుంటూరు కొరిటెపాడు రామన్నపేట లోని యామిని టవర్స్ నందు 3 BHK, 1865 Sft, 3rd ఫ్లోర్ ఫ్లాట్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును 9550203399

TO-LET COMMERCIAL

■ గుంటూరు కొత్తపేట భాస్కర్ డీలక్స్ ప్రక్కన 1200 Sft, 1 st ఫ్లోర్‌లో అన్ని రకాల ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. బాత్‌రూమ్, వాటర్, లిఫ్ట్ సౌకర్యం కలదు 9849444559

TOLET WANTED

■ ఆఫీస్ కొరకు అన్ని వసతులతో 3200 చ॥అ॥లు గల భవనము చదరపు అడుగుకి @ 15/- చొప్పున గుంటూరు నందు అద్దెకు కావలెను. ఫోన్ నెం॥ 9949930525

SERVICES

■ సిబిల్‌తో పనిలేదు,గ్యారంటారులు అవసరం లేదు, ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ వడ్డీతో పర్సనల్,బిజినెస్,ప్రాపర్టీ,వ్యవసాయంలోన్లు ఇవ్వబడును. 9968199941.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముత్తూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. 88024 89999

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 90009 92521

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. 76508 91999

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. 94922 02999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్,ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

CHANGE OF NAME

■ I, Kondaveeti Siva Prasad R/o Lingapuram Village, Amaravathi Mandal, Palnadu district, Andhra Pradesh. My Son's name has been changed from Kondaveeti Hema vardhansai to Kondaveeti Himanshu Hereafter my son's name known as Kondaveeti Himanshu for all purposes

HEALTH CARE

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్ర॥ 9603055647, 7995392747

WANTED

■ Wanted 4 enrolled agents with good experience salary up to 30K P/M and 10 freshers Telecallers, Salary:15K-P/M for us taxation good communication skills in English 9441127379

■ Wanted certified enrolled agents for us staffing company at Madhapur in night shifts. Salary best in market 9441127379

■ The Vardhini MACS limited job openings NGS-Guntur, Retired persons (postal, banking, revenue, insurance) house wifes 9133288799, 8639063894

■ Wanted Male Software Co Ordinator for Wed Based Application. Qualification: B.Tech/MCA, Male Preferable Must be Married. Experience: 3 to 4 yrs Any of The Functions at Software No Coding Experience Required. Salary: 30,000/- PM. Place of Work: Master Minds institutions, Guntur. Ph: 8978480429

■ గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీ: 12000-50000, అ:10th, ఇంటర్, డిగ్రీ, వ: 18-35సం॥ 9381801860, 7680892101

■ గుంటూరు లక్ష్మీపురంలోని మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో పనిచేయుటకు చెడు అలవాట్లు లేని 10th చదివిన వాచ్‌మెన్ కావలెను. రూమ్‌ఫ్రీ,జీ.7000-10000 8919422369

■ ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు టీమ్ లీడర్స్, PRO's కావలెను. జీ: 30000-40000/- + ఇన్సెంటివ్స్. అనుభవం+ ఎనీ డిగ్రీ 6280858495

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు చిలకలూరిపేటలో పనిచేయుటకు M/F కావలెను. అర్హత: 7th-డిగ్రీ, P/F, వయసు:18-35సం॥, జీతం: 12000-25000, 9959937058, 8555013927

■ గుంటూరు సిటీలో 8 గం॥ డ్యూటీచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ:10th ఆపైన జీ: 28రో॥ 11059 PF-3042/-, ESI-507/- 7731864444, 7780436897

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058509586

■ Wanted Telecallers /Sales Executives/ Sales Managers, Salary:10k-12k+ Inc, Qul:Any Degree / Inter, Devica Fintech, Lakshmipuram, Guntur. Cont: 9966466173

■ దేశంలోనే నెంబర్ వన్ నెట్వర్క్ GTPL ద్వారా ఇంటర్నెట్ మరియు కేబుల్ టీవీలను బాపట్ల నియోజకవర్గంలో అందిస్తున్న BCT నెట్వర్క్స్ నందు పనిచేయుటకు వెంటనే టెక్నీషియన్లు మరియు అసిస్టెంట్ టెక్నీషియన్లు కావలెను.9479475757

■ సత్తెనపల్లి నందు ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో మరియు ఇంట్లో పనిచేయుటకు నమ్మకమైన భార్యభర్తలు, కారుడ్రైవర్, వ్యాపార అనుభవం కలిగిన గుమాస్తాలు స్త్రీ/పురుషులు కావలెను. 9440248483

■ గుంటూరు పట్టాభిపురం 1వలైనులో ప్రముఖ స్కూల్ నందు క్వాలిఫైడ్ సీనియర్ టీచర్స్ అసిస్టెంట్ టీచర్స్ & PEటీచర్స్ కావలెను. మంచిజీతం 9010108655,9989528111

■ MNC, IT కంపెనీల్లో రిసెప్షనిస్ట్ డేటా ఎంట్రీ అకౌంటెంట్స్, టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, అడ్రస్ వెరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్‌బాయ్స్. జీతం:10-20వేలు. 7989978590

■ నరసరావుపేటలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత: 7th-డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్. 8827894789

■ Wanted Girls aged 18-24 years to work as Sales persons in jewellery showroom, Fruit market, Lalapet, Guntur 9700311201

■ Swiggy (స్విగ్గి)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ అర్జెంటుగా కావలెను. జాయినింగ్ బోనస్-3000, రిజాయినింగ్ బోనస్-3000,గుంటూరు 8885556646

■ గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ తెనాలి బ్రాంచి నందు అకౌంట్ ఓపెన్ చేయటానికి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, 7880996786

■ గుంటూరు బస్టాండ్ ఎదురు ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th-Degree. Salary :8000-10000 Time:9:00AM-6:00PM 9989398775

■ జయలక్ష్మి హోండా టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు డ్రైవర్లు, సర్వీస్ అడ్వైజర్స్, టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9814455555

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీలో పనిచేయుటకు 4సం॥ టాలీలో అకౌంట్స్ అనుభవం గల అకౌంటెంట్ కావలెను. అనుభవం బట్టి మంచి జీతం. 8977244736, 9490157852

■ తెనాలిలోని కృష్ణ పాల్టీ పామ్‌ల ఆఫీస్‌లో పనిచేయుటకు Tally తెలిసిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. మంచి జీతం. సంప్ర॥ 9052290512

■ గుంటూరుసిటీలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం గల ల్యాబ్‌టెక్నీషియన్‌లు కావలెను 9052244466

■ తాడేపల్లిలో గల ప్రముఖ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నందు కాంట్రాక్ట్ లేబర్ బాయ్స్ కావలెను. అర్హత: 10th పాస్/ఫెయిల్, Age: 40 సం॥లోపు. సంప్ర॥ 70135 29356

■ ఫైర్ హోప్ కేర్ Hyd. లో వృద్ధులకు, పేషంట్లకు సేవ చేయుటకు, బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ / పు, లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/- నుండి 25,000/- రూం + భో. ఫ్రీ. ఫోన్: 78010 99881, 88398 28228

■ విజయహోంకేర్ HYDలో పెద్దవారికి సేవ చేయుటకు, బేబీ కేర్, పేషంట్ కేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు. కావలెను. జీ: 16000-25000 (ఏజెంట్ కమీషన్ కలదు).రూం+మీల్స్ ఫ్రీ. 9491367222.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 97034 67843 97030 13015 92904 02000

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని [illegible] సంబంధం లేదు. [illegible]